సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 350 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | బుధవారం 04-03-2026

## సోషల్ మీడియా క్రియేటర్ల కష్టం దోపిడీ



❄మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియా క్రియేటర్ల కష్టాన్ని దోచుకుంటున్న సంస్థలపై తీవ్ర ఆరోపణలు చేశారు.

❄సోషల్ మీడియా దిగ్గజ సంస్థలు భారతీయ క్రియేటర్ల కష్టాన్ని దోచుకుంటున్నాయని, కంటెంట్ క్రియేటర్లు రాత్రింబవళ్లు శ్రమించి వీడియోలు, సమాచారాన్ని రూపొందిస్తుంటే, ఆ కష్టం ద్వారా వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం సదరు సంస్థలే గడించడంపై ఆయన మండిపడ్డారు.

❄ముఖ్యంగా ఆదాయ పంపిణీలో పారదర్శకత లేదని, అంతర్జాతీయ సంస్థలు భారతీయ ప్రతిభను తక్కువ ధరకు వినియోగించుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియా క్రియేటర్ల కష్టాన్ని దోచుకుంటున్న సంస్థలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సోషల్ మీడియా దిగ్గజ సంస్థలు భారతీయ క్రియేటర్ల కష్టాన్ని మిగతా 2లో

## డ్రైవర్లు కాదు.. వీరు మన సంస్కృతికి వారధులు!



⌘సమ్మిళిత స్ఫూర్తి.. మహిళా సారథి

⌘ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం.. రాపిడో భాగస్వామ్యంతో 'గైడ్-కమ్-డ్రైవర్' శిక్షణ

⌘సాధారణంగా ఆటో, క్యాబ్ ఎక్కితే గమ్యస్థానానికి చేర్చడం మాత్రమే డ్రైవర్ పని. కానీ, ఇకపై విజయవాడ వీధుల్లో మీరు ఎక్కే ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ మీకు కేవలం డ్రైవర్ మాత్రమే కాదు.. మన చరిత్రను వివరించే ఒక అద్భుతమైన గైడ్ కూడా!

సాధారణంగా ఆటో, క్యాబ్ ఎక్కితే గమ్యస్థానానికి చేర్చడం మాత్రమే డ్రైవర్ పని. కానీ, ఇకపై విజయవాడ వీధుల్లో మీరు ఎక్కే ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ మీకు కేవలం డ్రైవర్ మాత్రమే కాదు.. మన చరిత్రను వివరించే ఒక అద్భుతమైన గైడ్ కూడా! కేవలం ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లను, మన సంస్కృతిని వివరించే 'రాయబారులుగా' మార్చడమే మిగతా 2లో

## ముగిసిన చంద్రబాబు - పవన్ భేటీ

గ్రామీణాభివృద్ధి, టీటీడీ వివాదాలపై ప్రధానంగా చర్చ

విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు

బాధితుల కోసం 24/7 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్

జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు కీలకంగా భేటీ అయ్యారు.

సుమారు 2 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, జల్ జీవన్ మిషన్, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం, వాటి నిర్వహణపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది.

మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ వాసులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు

మంగళగిరిలో హనుమాన్ ప్రాజెక్టు కార్యక్రమం పూర్తయిన వెంటనే పవన్ కల్యాణ్ ఉండవల్లిలో ఉన్న సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిశారు.

సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో చిక్కుకున్న ప్రయాణికులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సీఎం సూచించారు.

**వారిని క్షేమంగా వెనక్కి తీసుకురండి**

**విమానాశ్రయాలు తెరుచుకునే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి**

**ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో సీఎం సమీక్ష**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు కీలకంగా భేటీ అయ్యారు. మంగళగిరిలో హనుమాన్ ప్రాజెక్టు కార్యక్రమం పూర్తయిన వెంటనే పవన్ కల్యాణ్ ఉండవల్లిలో ఉన్న సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిశారు.సుమారు 2 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై సుదీర్ఘంగా మిగతా 2లో


## ఇరాన్‌తో యుద్ధం: ఇరాక్ తరహాలో సాగదు, త్వరలోనే ముగిస్తాం




ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు మూడో రోజుకు చేరుకున్న నేపథ్యంలో, అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక ప్రకటన చేశారు.

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు మూడో రోజుకు చేరుకున్న మిగతా 2లో

## చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టిన పడవ



ఒమన్ సముద్ర తీరంలో ఘోరం జరిగింది.

భారీ చమురు ట్యాంకర్‌ను పేలు డు పదార్థాలతో నింపిన మరో పడవ ఢీకొట్టడంతో ఒక భారతీయుడు మృతిచెందాడు.

దుబాయ్: ఒమన్ సముద్ర తీరంలో ఘోరం జరిగింది. భారీ చమురు ట్యాంకర్‌ను పేలు డు పదార్థాలతో నింపిన మరో పడవ ఢీకొట్టడంతో ఒక భారతీయుడు మృతిచెందాడు. మిగతా 2లో

## ఇరాన్‌పై మరింత భీకర దాడులు చేస్తాం: ట్రంప్ హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కు వార్నింగ్ ఇచ్చారు.

ఇరాన్‌పై మరింత భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కు వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌పై మరింత భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు.తమ జోలికి వచ్చిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని మిగతా 2లో

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబుదే

**ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలి**

సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ

ఎన్డీయే ప్రభుత్వం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

మహిళ భద్రత సమాజ భద్రతకు మూలస్తంభం

మహిళా భద్రత వారోత్సవాల సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.



మహిళా భద్రత వారోత్సవాల సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మిగతా 2లో

## మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు



అనుమానాలకు తావిస్తున్నాయి..

సూర్యాపేట జిల్లాలోని మైనింగ్ బ్లాక్‌ల ఈ-వేలం ప్రక్రియలో తీవ్రమైన అక్రమాలు, విధానపరమైన లోపాలు, చట్ట ఉల్లంఘనలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు

ఈ వ్యవహారంపై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపి, వివాదాస్పద టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

సూర్యాపేట జిల్లాలోని మైనింగ్ బ్లాక్‌ల ఈ-వేలం మిగతా 2లో

## కూటమి నేతల అండతో భూకబ్జాలు పెరిగిపోయాయి


**పూర్తి స్థాయిలో దర్యాపు చేయాలి**

భూములను దోచుకుంటున్నారు

భూములను కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదు


కూటమి నేతల అండతో భూకబ్జాలు పెరిగిపోయాయని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు.

అనకాపల్లిలో ఆలయ భూమి కబ్జాను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ నిర్వహించింది.



కూటమి నేతల అండతో భూకబ్జాలు పెరిగిపోయాయని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. అనకాపల్లిలో ఆలయ భూమి కబ్జాను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ నిర్వహించింది. మిగతా 2లో

## 'రాష్ట్ర ప్రభుత్వమే నేరాల్ని ప్రోత్సహిస్తుంది'



❖కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు

❖రాష్ట్ర ప్రభుత్వమే నేరాల్ని ప్రోత్సహిస్తుందని ధ్వజమెత్తారు.

❖బుగ్గన.. జోగి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు.

కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వమే మిగతా 2లో

## మనుషులకీ వన్య ప్రాణులకీ మధ్య సంఘర్షణ నివారణకు 'హనుమాన్'

100కు పైగా హనుమాన్ వాహనాలకు ప్రారంభోత్సవం

అటు వన్యప్రాణులు, ఇటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల సంరక్షణ హనుమాన్ ఫౌండేషన్ ప్రధాన కర్తవ్యం

అటవీ సరిహద్దు గ్రామాల ప్రజల రక్షణ, జీవనోపాధి కల్పనకు చర్యలు

కట్టుదిట్టంగా వన్యప్రాణి సంరక్షణ చర్యలు

విజయవంతంగా కుంకీ ఆపరేషన్స్

హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు

రాష్ట్రంలో అటవీ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన 'ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం' వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పర్యావరణ వేత్తలకు, జంతు ప్రేమికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

అటవీశాఖ పనితీరును మెరుగుపరిచేందుకు 'హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు' ఆధ్వర్యంలో అటవీశాఖకు వాహనాలు, ప్రత్యేక అంబులెన్స్‌లను పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందజేశారు.

**అటవీ శాఖను బలోపేతం చేస్తున్నాం**

**బాధ్యతగా వన్యప్రాణి సంరక్షణ: డిప్యూటీ సీఎం పవన్**

**గ్రామ స్థాయిలో 'వజ్ర' బృందాలను సిద్ధం చేస్తున్నాం**

**పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాం**

**ఏఐ సహాయంతో వన్యప్రాణుల కదలికలు**

రాష్ట్రంలో అటవీ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మిగతా 2లో

హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు.



## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగు వారికి టీడీపీ అండగా ఉంటుంది



▶▶పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న టీడీపీ హైకమాండ్

▶▶ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ ద్వారా బాధితులకు ఆహారం మరియు వసతి

▶▶కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటూ చర్యలు

▶▶బాధితుల కోసం 95500 57623, 79978 26882 హెల్ప్‌లైన్ నెంబర్లు మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక

## డోన్ లో రోటరీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక




**డోన్ టౌన్, ఫిబ్రవరి 03,(సీమ కిరణం న్యూస్):** డోన్ రోటరీ క్లబ్ 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ సభ్యులు సమావేశమైన గంగిరెడ్డి, కార్యదర్శిగా మల్లారెడ్డిని ఎంపిక చేశారు. గత సంవత్సరంలో క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించే దిశగా కొత్త కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. సభ్యులందరూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## రత్నాల బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం







**డోన్ టౌన్, ఫిబ్రవరి 03,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణానికి చెందిన రత్నాలు బాబు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ అనీఫ్ మరియు డాక్టర్ వీరేష్ వారి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఆదామ్, ప్రవీణ్ కుమార్, ఏసుదాసు, సుధాకర్, ప్రశాంత్ రాజ్, మణిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి మార్చి 3 (సీమకిరణం న్యూస్) :** నగరంలో డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్, అమినిటీస్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి అమినిటీస్ కార్యదర్శి క్షేత్రస్థాయిలో వెళ్లి అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో నగరపాలక సంస్థకు చెందిన పైప్‌లైన్ల మార్పుకు అవసరమైన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన పైప్‌లైన్‌ల నుండి గృహాలకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న కనెక్షన్ పైప్‌లు డ్రైనేజీ కాలువల్లో ఉన్నట్లయితే, వాటి మార్పు అవసరాన్ని సంబంధిత యజమానులకు తెలియజేయాలని సూచించారు. వారి అంగీకారంతో యజమానులు మార్పుకు అవసరమైన సామాగ్రి అందిస్తే, మున్సిపల్ సిబ్బంది వెంటనే మార్పు పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండకుండా చూడడం అత్యంత అవసరమని తెలిపారు. కలుషిత నీటి వల్ల అతిసారం వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఈ పనులు పూర్తికావని, ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా స్పందించి, స్థానిక సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి కనెక్షన్ పైప్‌లైన్ల మార్పునకు అవసరమైన సామాగ్రి అందించాలని కమిషనర్ కోరారు. కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

### సి .యమ్. పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య




**అనకాపల్లి ప్రతినిధి మార్చి 3 (సీమకిరణం న్యూస్) :** డి యస్ ఎప్ ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య విద్యార్థి సంఘ నాయకుడు సిపి నాగేంద్ర కుమార్ చేరిక ఈ సందర్భంగా సి యమ్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య కండువా వేసి ఆహ్వానించడం జరిగిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చుకోకుండా విద్యార్థులతో యువకులతో వారి భవిష్యత్తుతో చెలగాడ మారడం అన్యాయమని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు ఎన్నికల ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చినటువంటి హామీ మేము వచ్చిన సంవత్సరం రోజు లోను ఫీజు రివర్స్మెంట్ నూతన జాబ్ క్యాలెండర్ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు వారు అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాల వస్తున్న విద్యార్థులను గాను యువతులను గాను ఏ ఒక్కరిని పట్టించుకోకుండా ఉండడం చాలా అన్యాయమని ఆయన వ్యక్తం ఆవేదం చేశారు ఇప్పటికైనా విద్యార్థి రంగా సమస్యల పరిష్కారానికి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ లో అయినా విడుదల చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులు సంఘ నాయకుడు సిపి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల కోసం నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తూ స్వతంత్రం పనిచేస్తానని తెలిపారు ఇప్పటికైనా విద్యారంగ సమస్యల పరిష్కారం చేయకపోతే డి యస్ ఎప్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో డి.ఎస్.ఎఫ్ ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు ఈ ఈ కార్యక్రమంలో సి.యమ్.పి పార్టీ రాష్ట్ర నాయకులు కుమార్ అశోక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే కోట







**డోన్ టౌన్, ఫిబ్రవరి 03,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని ఈ నెల మార్చి 9వ తేదీన కొత్తబుర్జ గ్రామంలో జరగనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతం చేశారు. మంగళవారం కొత్తబుర్జ గ్రామంలో సభ స్థలం మరియు హెలిప్యాడ్ ఏర్పాట్లను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్, ఆర్డీఓ నరసింహులు, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఁ బి శాఖ అధికారులు వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ స్థల ఎంపిక, రూట్ మ్యాప్, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ రైతులకు ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోయువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్, ఆర్డీఓ నరసింహులు, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఁ బి



శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కోట్ల

**డోన్ టౌన్, ఫిబ్రవరి 03,(సీమ కిరణం న్యూస్):** ఈ నెల మార్చి 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుడోన్ మండలంలోని కొత్తబుర్జ గ్రామంలో జరగనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై ఈ రోజు మంగళవారం డోన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి అధ్యక్షత వహించారు.సమావేశంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజల సౌకర్యాలు, రవాణా, భద్రత, వేదిక నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండల మరియు పట్టణ స్థాయి నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకుని ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.గ్రామ ప్రజలు పెద్ద



సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా



కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అంగన్వాడీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అక్రమ అరెస్టులు చేస్తారా?

వెల్దుర్తి,మార్చి 03, (సీమకిరణం న్యూస్) : వెల్దుర్తి ఏఐటియుసి ఆధ్వర్యంలో డాక్టర్ బి అంబేద్కర్ గారికి వినతిపత్రం సమర్పించారు. మార్చి 2 తేదీ మూడు యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడలో శాంతియుతంగా మహాధర్నా పాల్గొని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను రాత్రి సమయంలో పోలీస్ యంత్రాంగం టెంటు దగ్గర కొచ్చి అక్రమ అరెస్టులు చేయడం అదేవిధంగా టెంటు తొలగించడం జరిగింది పోలీస్ వారి దౌర్జన్యంకి రాష్ట్రమంతా యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వెల్దుర్తి ప్రాజెక్ట్ అంగన్వాడి కార్యకర్తలు వెల్దుర్తి బస్టాండ్ సర్కిల్ నిరసన తెలియజేస్తూ డాక్టర్ బి అంబేద్కర్ కి వినతిపత్రం సమర్పించారు. కర్నూలు జిల్లా అధ్యక్షురాలు యస్ చాందిని మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ నుండి మేము శాంతియుతంగా మండల హెడ్ కోటర్స్ లో రిలే నిరాహార దీక్షలు చేపట్టాము 27వ తేదీ జిల్లా కార్యాలయం శాంతియుతంగా నిరసన తెలియజేశాము శిశు సంక్షేమ మహిళ శాఖ మంత్రి మూడు యూనియన్ నాయకులను చర్చలకు పిలిపించి చర్చలు జరిపాక ముఖ్యమంత్రి మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.




మా డిమాండ్లపై ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదు అందులో భాగంగానే మార్చి 2వ తారీకు విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని శాంతియుతంగా మహాధర్నా చేస్తుంటే పోలీసు యంత్రాంగం టెంట్లను తొలగించి అక్రమ అరెస్టులు చేయడం ఖండిస్తూ వెల్దుర్తి లో అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెల్దుర్తి ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి మాధవ స్వామి మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న శాంతియుతంగా నిరాహార దీక్షలకు ప్రభుత్వం యంత్రాంగం అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన కార్యకర్తల పోరాటం ఆగదు వారి డిమాండ్ నెరవేర్చేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు జరుగుతూనే ఉంటాయి కాబట్టి చర్చలతో కాలయాపన చేయకుండా కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ మరియు చిన్న వ్యాపారస్తుల కార్యదర్శిఅనిల్ చిన్న వ్యాపారస్తుల అధ్యక్షుడు రామాంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా చూసుకోవాలి

### మాజీ ఎంపీపీ ఎల్.ఈ జ్ఞానేశ్వర్ గౌడ్

### రాణి తోట వీధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎల్.ఇ. జ్ఞానేశ్వర్ గౌడ్

**వెల్దుర్తి, మార్చి 03, (సీమకిరణం న్యూస్) :** సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా చూసుకోవాలని మాజీ ఎంపీపీ ఎల్.ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు. వెల్దుర్తి పట్టణంలోని రాణితోట వీధిలో మంగళవారం మాజీ ఎంపీపీ ఎల్.ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల



దీర్ఘకాలిక డిమాండ్ మేరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్ మరియు సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు.రాణి తోట వీధిలో రోడ్డు నిర్మాణం జరిగితే



వర్షాకాలంలో మట్టి, చెత్త సమస్యలు తగ్గి రాకపోకలు సులభమవుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. రోడ్డు మంజూరు చేయించడంలో కృషి చేసిన నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోలీసుల సంక్షేమమే ముఖ్యం



### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు ప్రతినిధి మార్చి 3 (సీమకిరణం న్యూస్) :** మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. పోలీసుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కర్నూలు ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని



ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళా సాధికారతలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. జిల్లా పోలీసు శాఖ పోలీసుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు. 185 మంది కి రక్తపోటు, షుగర్, ఈసిజి, టుడిఈకో, పిఎఫ్ టి , బి ఎమ్ డి వంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వైద్యుల బృందాన్ని కర్నూలు ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్






రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మంజునాథ్, రఘునందిని, సువర్ణ, సింధూర, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూధన్ రావు, మహిళా పీఎస్ సీఐ రామయ్యనాయుడు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సిబిల్ స్కోర్ ఫాస్ట్‌గా పెరగాలంటే వెంటనే ఇలా చేయండి.. లైట్ తీసుకుంటే లోన్స్..




నేటి కాలంలో పర్సనల్, హోమ్ లోన్ వంటి రుణాలు పొందాలంటే క్రెడిట్ స్కోరు అత్యంత కీలకం. మీ స్కోరు బాగుంటేనే బ్యాంకులు లోన్ ఇస్తాయి. సకాలంలో వాయిదాలు చెల్లించడం, క్రెడిట్ లిమిట్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడం, క్రమం తప్పకుండా క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేసుకోవడం ద్వారా మీ క్రెడిట్ స్కోరును ఎలా పెంచుకోవచ్చు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. నేటి కాలంలో బ్యాంకుల నుండి పర్సనల్ లోన్, హోమ్ లోన్ లేదా వాహన రుణం తీసుకోవాలంటే అత్యంత కీలకమైనది క్రెడిట్ స్కోరు. మీ క్రెడిట్ స్కోరు బాగుంటేనే బ్యాంకులు మిమ్మల్ని నమ్మి లోన్ ఇస్తాయి. ఒకవేళ స్కోరు తక్కువగా ఉంటే లోన్స్ రావడం చాలా కష్టం. వచ్చినా ఎక్కువ వడ్డీ కట్టాల్సి ఉంటుంది. మరి మీ క్రెడిట్ స్కోరును మెరుగుపరుచుకుని, ఆర్థిక క్రమశిక్షణను ఎలా కాపాడుకోవాలి అనేది ఇప్పుడు తెలుసుకుందాం..

**చెల్లింపుల్లో క్రమశిక్షణే ముఖ్యం**

క్రెడిట్ స్కోరు అనేది మీరు గతంలో తీసుకున్న అప్పులను ఎంత బాధ్యతగా తిరిగి చెల్లించారో తెలిపే ఒక కొలమానం. మీరు తీసుకున్న క్రెడిట్ కార్డు బిల్లులు లేదా బ్యాంక్ లోన్ %జువీ×%లను గడువు తేదీ కంటే ముందే చెల్లించడం అలవాటు చేసుకోవాలి. ఒక్క నెల వాయిదా తప్పినా అది మీ క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. సకాలంలో చెల్లింపులు చేసే వ్యక్తిని బ్యాంకులు నమ్మదగ్గ కస్టమర్‌గా పరిగణిస్తాయి.

**రుణ వినియోగం**

మీకు ఎంత లోన్ అమౌంట్ అందుబాటులో ఉంది. మీరు అందులో ఎంత ఉపయోగిస్తున్నారు అనేది కూడా మీ స్కోరును ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డు వినియోగదారులు తమకు ఉన్న లిమిట్ మొత్తాన్ని వాడేయకూడదు. రుణ మొత్తాన్ని వివిధ అవసరాలకు సముచితంగా విభజించి వాడుకోవడం వల్ల మీ ఆర్థిక స్థిరత్వం మెరుగుపడుతుంది. తద్వారా క్రెడిట్ స్కోరు తగ్గకుండా ఉంటుంది.

**క్రెడిట్ నివేదిక చెక్**

చాలామంది చేసే తప్పు ఏమిటంటే.. లోన్ అవసరమైనప్పుడే క్రెడిట్ స్కోరును చూస్తారు. కానీ కనీసం ఏడాదికి ఒకసారి మీ క్రెడిట్ రిపోర్టును క్షుణ?ంగా పరిశీలించడం చాలా ముఖ్యం. మీరు చెల్లించేసిన లోన్ ఇంకా ఆక్టివ్ అని చూపిస్తుందా? మీ పేరు మీద మీకు తెలియని లోన్లు ఏమైనా ఉన్నాయా?, బ్యాలెన్స్ మొత్తంలో ఏవైనా తప్పులు ఉన్నాయా? వంటి లోపాలు ఉంటే వెంటనే సంబంధిత క్రెడిట్ ఏజెన్సీని సంప్రదించి ఫిర్యాదు చేయాలి. పొరపాట్లను సరిదిద్దుకోవడం వల్ల సహజంగానే మీ స్కోరు పెరుగుతుంది.

# పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే ఏమవుతుంది?




మీరు పాన్- ఆధార్ ఇంకా లింక్ చేయలేదా? వెంటనే చేసుకోవడం మంచిది. ఆధార్-పాన్ కార్డును లింక్ చేసుకోవాలని ఆదాయపు పన్ను శాఖ ఎన్నో సార్లు చెబుతూ వస్తోంది. అయితే ఈ రెండింటిని లింక్ చేయకపోతే ఏమవుతుంది? ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం.. ఆదాయపు పన్ను శాఖ పాన్‌ను ఆధార్ నంబర్‌తో అనుసంధానించాలని ఉత్తర్వులు జారీ చేసి చాలా సంవత్సరాలు అయ్యింది. గడువులు చాలాసార్లు పొడిగించారు. అయితే లింక్ చేయని వారు సమస్యలను ఎదుర్కోవచ్చు.

**పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే ఏమవుతుంది?**

వ్యక్తులు, సంస్థల ఆర్థిక లావాదేవీలను ట్రాక్ చేయడానికి ఐటీ శాఖ పాన్‌ను జారీ చేస్తుంది. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ పాన్‌లను ఉపయోగించకుండా ఉండటానికి ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసే ప్రక్రియ అమలు చేస్తోంది. ఇప్పుడు, ఆధార్‌తో లింక్ చేయని పాన్ పనిచేయనిదిగా పరిగణించబడుతుంది. అంటే ఇది నిష్క్రియాత్మక పాన్. ఈ పాన్ ఉనికిలో ఉండదు. ఏ పనికి చెల్లుబాటు కాదని అర్థం.

కొత్త బ్యాంక్ ఖాతాను తెరవలేరు.
మీరు డీమ్యాట్ ఖాతాను తెరవలేరు.
పెద్ద ఆర్థిక లావాదేవీలు సాధ్యం కాదు.
రుణం పొందలేరు.
ఐటీ రిటర్న్ దాఖలు చేయడం సాధ్యం కాదు.
తిరిగి చెల్లింపు అందుబాటులో లేదు.
TDS రెండు రెట్లు తగ్గించబడుతుంది.

**పాన్-ఆధార్‌లను ఇప్పటికీ లింక్ చేయవచ్చా?**

పాన్‌ను ఇప్పటికీ ఆధార్‌తో లింక్ చేయవచ్చు. ఆలస్య లింక్ రుసుము చెల్లించడం ద్వారా దాన్ని లింక్ చేయడం సాధ్యమవుతుంది. విజయవంతంగా లింక్ చేసిన తర్వాత పాన్ తిరిగి యాక్టివేట్ అవుతుంది. ఈ రెండింటిని లింక్ చేయకపోతే డియాక్టివేట్ అవుతుంది. అయితే, పాన్ యాక్టివేట్ అయ్యే వరకు అది పనిచేయని స్థితిలో ఉంటుందని గమనించడం ముఖ్యం.


**పాన్ ఆధార్‌తో లింక్ అయిందో లేదో ఎలా చెక్ చేసుకోవాలి?**

ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌కు వెళ్లండి.
ప్రధాన పేజీలోని 'క్విక్ లింక్స్' విభాగంలో 'లింక్ ఆధార్ స్టేటస్' పై క్లిక్ చేయండి.
మీ పాన్-ఆధార్ నంబర్‌ను నమోదు చేయండి.
'వ్యూ లింక్ ఆధార్ స్టేటస్' పై క్లిక్ చేయండి.
ఇప్పుడు మీరు మీ పాన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయ్యిందో లేదో తెలుసుకోవచ్చు.

**SMS ద్వారా తెలుసుకోండి..**


అలాగే మీరు SMS ద్వారా స్థితిని సులభంగా తనిఖీ చేయవచ్చు. మీ మొబైల్ నంబర్ qT+& UIDPAN <aaadhaar number> <PAN Number అని టైప్ చేసి ఈ సందేశాన్ని 567678 లేదా 56161 కు పంపండి.

# మీ పాలసీ ల్యాప్స్ అయ్యిందా? మీకో సువరా?
# వకాశం.. ఎలాంటి ఛార్జీలు లేకుండా పునరుద్ధరించుకోండి!




భారీ ఆలస్య రుసుములతో భారం పడటం వల్ల ప్రజలు తరచుగా తమ పాలసీలను పునరుద్ధరించుకోవడంలో విఫలమవుతారు. ఈ కస్టమర్ సమస్యను గుర్తించి, LIC ఈసారి ఆకర్షణీయమైన రాయితీలను అందించింది. ఆగిపోయిన వ్యక్తిగత పాలసీలను పునరుద్ధరించడానికి LIC ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. మీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) పాలసీ ఏదైనా కారణం చేత నిలిచిపోయిన దాన్ని పునరుద్ధరించాలనుకుంటే ఈ వార్త మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆగిపోయిన వ్యక్తిగత పాలసీలను పునరుద్ధరించడానికి LIC ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం జనవరి 1, 2026న ప్రారంభమైంది. మార్చి 2, 2026 వరకు కొనసాగుతుంది. ఈ రెండు నెలల్లో మీరు మీ పాత, నిలిచిపోయిన "నాన్-లింక్డ్" పాలసీలను తక్కువ ఖర్చుతో పునరుద్ధరించవచ్చు. భారీ ఆలస్య రుసుములతో భారం పడటం వల్ల ప్రజలు తరచుగా తమ పాలసీలను పునరుద్ధరించుకోవడంలో విఫలమవుతారు. ఈ కస్టమర్ సమస్యను గుర్తించి, %వా×జ% ఈసారి ఆకర్షణీయమైన రాయితీలను అందించింది. నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లపై ఆలస్య రుసుములు 30% వరకు తగ్గిస్తోంది. గరిష్టంగా రూ.5,000 తగ్గింపు లభిస్తుంది. సూక్ష్మ బీమా పాలసీలు తీసుకున్న పేద వర్గాల వారికి, 100% ఆలస్య రుసుము మినహాయింపు అందుబాటులో ఉంది. అంటే వారు జరిమానాగా ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. క్లిష్ట పరిస్థితులు లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సకాలంలో ప్రీమియంలు చెల్లించలేకపోయిన పాలసీదారుల కోసం ఈ ప్రచారం అని %వా×జ% స్పష్టం చేసింది. ప్రీమియం చెల్లింపు కాలంలో నిలిపివేసినా, కానీ ఇంకా మెచ్యూరిటీకి చేరుకోని పాలసీలను ఈ పథకం కింద పునరుద్ధరించవచ్చు. ఈ తగ్గింపు ఆలస్య రుసుముకు మాత్రమే వర్తిస్తుంది. పాలసీని పునరుద్ధరించడానికి వైద్య లేదా ఆరోగ్య పరీక్ష అవసరమైతే ఎటువంటి రాయితీలు అందించవు. ప్రకారం.. పాలసీ యాక్టివ్‌గా ఉంటేనే బీమా పూర్తి ప్రయోజనం లభిస్తుంది. పాలసీ యాక్టివ్‌గా ఉంటే మరణ ప్రయోజనం లేదా ఇతర మెచ్యూరిటీ ప్రయోజనాలను పొందడం కష్టమవుతుంది. మీ రిస్క్ కవర్‌ను పునరుద్ధరించడానికి ఈ ప్రచారం ఒక అదుతేమైన మార్గం. మీకు ల్యాప్స్ అయిన పాలసీ ఉంటే ఈ ప్రత్యేక తగ్గింపు పొందడానికి మీ సమీపంలోని LIC బ్రాంచ్‌ను సందర్శించండి లేదా మీ ఏజెంట్‌ను కలవండి. ఈ అవకాశం మార్చి 2, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని గుర్తించుకోండి.

# తక్కువ ధరల్లో 365 రోజుల పాటు వ్యాలిడిటీ అందించే 15 రీఛార్జ్ ప్లాన్స్ ఇవే!




కొత్త ఏడాదిలో రకరకాల రీఛార్జ్ ప్లాన్‌లను తీసుకువస్తున్నాయి. అయితే 365 రోజు పాటు వ్యాలిడిటీ అందించే ప్లాన్‌లు కూడా ఉన్నాయి. తక్కువ ధరల్లో ఏడాది పాటు వ్యాలిడిటీ ఇస్తున్నాయి. మరి మీరు నెలనెల రీఛార్జ్ బాధ లేకుంటే ఏడాది పాటు తీసుకుంటే టెన్షన్ లేకుండా ఉంటుంది. 365 రోజుల పాటు వ్యాలిడిటీ అందించే 15 రీఛార్జ్ ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం..

**1.BSNL రూ. 2399 ప్లాన్:**

ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ తో కస్టమర్లు అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్, రోజుకు 100 %వామీ%లు, రోజుకు 2.5% డేటా పొందుతారు. మొత్తం 912% ఇంటర్నెట్ వేగం 40%కి తగ్గిపోతుంది. గతంలో ఈ ప్లాన్ రోజుకు 2% డేటాను అందించింది. కానీ ప్రస్తుత ఆఫర్ ప్రకారం, ఇది రోజుకు 2.5% డేటాను అందిస్తుంది. ఈ ఆఫర్ డిసెంబర్ 24, 2025న ప్రారంభమైంది. జనవరి 31, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.6.57కి చేరుకుంటుంది.

**2. BSNL రూ. 2799 ప్లాన్:**

బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం 365 రోజుల ప్లాన్‌ను ప్రారంభించింది. దీని ధర రూ. 2799. ఈ ప్లాన్ ఈరోజు (డిసెంబర్ 26) నుండి వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ. 7.66. ఈ ప్లాన్‌తో వినియోగదారులు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాల్స్, రోజుకు 3% డేటా (మొత్తం 1095%), రోజుకు 100 లను పొందుతారు. ధర, చెల్లుబాటు ఆధారంగా ఈ ప్లాన్ రోజువారీ ధర రూ. 7.66.

**3. జియో రూ.3599 ప్లాన్:**

ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. వినియోగదారులకు అపరిమిత కాల్స్, రోజుకు 2.5% డేటా, మొత్తం 365 రోజుల పాటు రోజుకు 100 లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత 5% డేటా కూడా ఉంటుంది. అదనంగా ఈ ప్లాన్ వినియోగదారులు క్లౌడ్‌కు యాక్సెస్ పొందుతారు. వెబ్‌సైట్ ప్రకారం ఈ ప్లాన్ వినియోగదారులు 90 రోజుల పాటు ఉచిత సభ్యత్వాన్ని కూడా పొందుతారు. మీరు వెబ్‌సైట్‌లో ఆఫర్ వివరాలను తనిఖీ చేయవచ్చు. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.9.86 వరకు ఉంటుంది.

**4. జియో రూ.3999 ప్లాన్:**

ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. వినియోగదారులకు అపరిమిత కాల్స్, రోజుకు 2.5% డేటా, మొత్తం 365 రోజుల పాటు రోజుకు 100 లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత 5% డేటా కూడా ఉంటుంది. అదనంగా ఈ ప్లాన్ కస్టమర్‌లు ఫ్యాన్‌కోడ్ సబ్‌స్క్రిప్షన్‌తో పాటు క్లౌడ్‌కు యాక్సెస్ పొందుతారు. వారు 90 రోజుల పాటు ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను కూడా పొందుతారు. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.10.95 వరకు ఉంటుంది.

**5. ఎయిర్‌టెల్ రూ.1849 ప్లాన్**

ఇది ఎయిర్‌టెల్ కాల్, -మాత్రమే ప్లాన్. ఇందులో డేటా ఉండదు. ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌తో కస్టమర్‌లు అపరిమిత కాల్‌లు, మొత్తం 3600 సందేశాలను పొందుతారు. ఈ ప్లాన్‌లో ఉచిత హలో ట్యూన్స్, స్పామ్ కాల్/హెచ్చరికలు, పెర్ప్లెక్సిటీ ప్రో సబ్‌స్క్రిప్షన్ కూడా ఉన్నాయి.

# మీ పాన్ కార్డ్ యాక్టివ్‌గానే ఉందా..?
# వెంటనే ఇలా చెక్ చేసుకోండి!




ఆధార్-పాన్ లింక్ గడువు ముగిసినందున మీ పాన్ కార్డ్ పనిచేస్తుందో లేదో తెలుసుకోవడం ముఖ్యం. మీ పాన్ స్టేటస్‌ని ఆన్‌లైన్‌లో సులభంగా తనిఖీ చేయవచ్చు. ఆదాయపు పన్ను వెబ్‌సైట్‌లో మీ పాన్ నంబర్, మొబైల్ నంబర్‌తో స్టేటస్‌ని సరిచూసుకోండి. యాక్టివ్‌గా లేని పాన్ ఆర్థిక కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది. పాక్ కార్డ్, ఆధార్ కార్డ్‌తో లింక్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసింది. డిసెంబర్ 31, 2025 గడువుకు ముందు ఆధార్ కార్డుతో లింక్ చేయకపోతే పాన్ కార్డులు పనిచేయవని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. గడువు పొడిగింపుకు సంబంధించి ఎటువంటి ప్రకటన లేనందున, తమ పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడంలో విఫలమైన వినియోగదారుల పాన్ కార్డు పనిచేయకపోవచ్చు. అయితే మీ పాన్ కార్డ్ యాక్టివ్‌గా ఉందో లేదో మీకు తెలియకపోతే, భయపడాల్సిన అవసరం లేదు. వినియోగదారులు కొన్ని నిమిషాల్లో తమ పాన్ కార్డు స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేయవచ్చు. మీ పాన్ స్థితిని తనిఖీ చేయడానికి, మీకు మీ పాన్, దానికి లింక్ చేయబడిన అదే మొబైల్ నంబర్ అవసరం. ముందుగా అధికారిక ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్ %ఙఅఎశీఎఝఇఅఅఎఙఖవటఅశ్రీఅఅస్త్ర.స్త్రశీజ.ఙఅ% ని సందర్శించండి. వెబ్‌సైట్ హోమ్‌పేజీకి నావిగేట్ చేసి, క్విక్ లింక్స్ విభాగంలో "పాన్ స్థితిని ధ ృవీకరించండి" ఎంపికకు వెళ్లండి. ఈ ఎంపికపై క్లిక్ చేయండి. మీరు కొత్త పేజీకి మళ్ళించబడతారు, అక్కడ మీరు మీ పాన్ నంబర్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి కొన్ని వివరాలను అందించాలి. మీ పాన్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి. వివరాలు పూరించిన తర్వాత, కొనసాగించుపై క్లిక్ చేయండి OTPని ఎంటర్ చేసి, 'ధ ృవీకరించు' ఎంపికపై క్లిక్ చేయండి. త్వరలోనే మీరు మీ పాన్ కార్డ్ స్క్రీన్ పూర్తి స్థితిని చూడగలుగుతారు. ఇది మీ పాన్ యాక్టివ్‌గా ఉందా లేదా ఇన్‌యాక్టివ్‌గా ఉందా అని స్పష్టంగా తెలియజేస్తుంది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనల ప్రకారం నిరీ?త సమయంలోపు పాన్, ఆధార్ లింక్ చేయకపోతే, పాన్ కార్డ్ పనిచేయదు లేదా ఇన్‌యాక్టివ్‌గా మారుతుంది. దీని ఫలితంగా అనేక ముఖ్యమైన రోజువారీ పనులను చేపట్టడంలో అంతరాయంతో పాటు ఆర్థిక పరిణామాలు సంభవించవచ్చు. కాబట్టి పాన్ స్థితిని తనిఖీ చేయడం చాలా అవసరం.

# సాంకేతిక లోపంతో ఖాతాలో రూ.40 కోట్లు..
# నిమిషాల్లో రూ.1.75 కోట్ల లాభం.. కట్ చేస్తే..




ఒక చిన్నపాటి సాంకేతిక లోపంతో ఒక ట్రేడర్ అకౌంట్లో ఏకంగా 40 కోట్ల రూపాయల వరకు వచ్చి చేరాయి. పైగా 1.75 కోట్ల రూపాయల వరకు లాభం కూడా వచ్చింది. చివరకు ఇది బాంబే కోర్టుకు చేరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయం స్థానం సంచలన తీర్పు ఇచ్చింది.. ఒక టెక్నికల్ ఇష్యూ కారణంగా ఓ ట్రేడర్ అకౌంట్లో రూ.40 కోట్లు వచ్చి పడ్డాయి. ఆ డబ్బును అతడు స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టగా 20 నిమిషాల్లో ఏకంగా రూ.1.75 కోట్ల లాభం వచ్చింది. అయితే అనుకోకుండా అతడి ఖాతాలో జమ అయిన తమ డబ్బుతో ట్రేడర్ లాభాలు పొందినట్లు ఆరోపిస్తూ.. కోటక్ సెక్యూరిటీస్ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది. అయితే జరిగిన పొరపాటును గుర్తించిన కోటక్ సెక్యూరిటీస్.. ట్రేడర్‌ను సంప్రదించింది. డబ్బును వెనక్కి ఇవ్వాలని కోరింది. దీంతో కొంత కాలం తర్వాత అతడు కోటక్ నుంచి జమ అయిన రూ.40 కోట్లను తిరిగి ఇచ్చాడు. అయితే రూ.40 కోట్లతో పాటు వాటిని స్టాక్స్‌లో పెట్టి ఆర్జించిన రూ.1.75 కోట్ల లాభాన్ని కూడా తమకే ఇవ్వాలని కోటక్ డిమాండ్ చేసింది. లాభంగా పడిన ఈ డబ్బును తిరిగి ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో ఈ వ్యవహారం బాంబే హైకోర్టుకు చేరింది. మగువలకు శుభవార్త.. పతనమవుతున్న బంగారం, వెండి ధరలు.. ఎంత తగ్గిందంటే..! బాంబే హైకోర్టు ఒక ముఖ్యమైన స్టాక్ మార్కెట్ కేసులో ఒక కీలక తీర్పును వెలువరించింది. తన బ్రోకరేజ్ హౌస్, కోటక్ సెక్యూరిటీస్‌లో సాంకేతిక లోపం కారణంగా ఒక ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ వ్యాపారికి రూ.1.75 కోట్ల లాభాలను నిలుపుకోవడానికి కోర్టు అనుమతించింది.

**20 నిమిషాల్లో 1.75 కోట్లు:**

2022లో వ్యాపారి గజానన్ రాజ్‌గురు ట్రేడింగ్ ఖాతాలో పొరపాటున రూ.40 కోట్లు (సుమారు 1.75 బిలియన్) మార్జిన్ జమ అయింది. కోటక్ సెక్యూరిటీస్‌లో జరిగిన సాంకేతిక లోపం కారణంగా ఈ మొత్తం జోడించింది. ఈ అదనపు మార్జిన్‌ను ఉపయోగించి వ్యాపారి దాదాపు 20 నిమిషాల్లో ట్రేడ్‌ను అమలు చేసి, రూ.1.75 కోట్ల (సుమారు %వి%1.75 బిలియన్) లాభాన్ని ఆర్జించాడు. ఈ కేసులో కోటక్ సెక్యూరిటీస్ మొత్తం ప్రక్రియలో ఎటువంటి ఆర్థిక నష్టాన్ని చవిచూడలేదని బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. వ్యాపారి లాభాలను తన స్వంత అవగాహన, రిస్క్ తీసుకోవడం ద్వారా ఆర్జించాడని, మోసం ద్వారా కాదని తెలిపింది. అందుకే దీనిని "అన్యాయమైన ప్రయోజనం" అని పిలవడం తప్పు అని పేర్కొంది. ఇది అన్యాయంగా సంపాదించిన డబ్బు కూడా కాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ట్రేడర్ సొంత రిస్క్‌పై స్టాక్స్‌లో పెట్టినందువల్ల లాభం కూడా అతడికే సొంతమవుతుందని కోర్టు స్పష్టం చేసింది. అయితే విచారణలో భాగంగా ట్రేడర్ తమ డబ్బుతో సంపాదించిన మొత్తాన్ని తమకు ఇచ్చేస్తే అతడికి రూ.50 లక్షలు ఇస్తామని కోటక్ సెక్యూరిటీస్ ఆఫర్ ఇవ్వగా అందుకు అతడు తిరస్కరించాడు. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 4కు వాయిదా వేస్తున్నట్లు బాంబే హైకోర్టు తెలిపింది.

# మగువలకు శుభవార్త.. పతనమవుతున్న
# బంగారం వెండి ధరలు.. ఎంత తగ్గిందంటే..!



ప్రస్తుతం బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. అయితే మన భారతీయ సాంప్రదాయంలో బంగారం ధరలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం బంగారం.. కొత్త సంవత్సరం మొదటి వారంలో బంగారం, వెండి ధరలు గణనీయమైన హెచ్చుతగ్గులను చవిచూశాయి. ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) డేటా ప్రకారం ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. వెండి ధరలు కూడా తగ్గాయి. ఐదు రోజుల ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.1,990 వరకు తగ్గింది. అదే సమయంలో వెండి కూడా భారీగానే తగ్గింది. పది గ్రాములకు రూ.890 వరకు తగ్గింది. అయితే ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 380 రూపాయలు తగ్గింది. అలాగే 22 క్యారెట్లపై 280 రూపాయల వరకు తగ్గుముఖం పట్టింది. ఇక వెండి విషయానికొస్తే.. ఇక్కడ మాత్రం భారీగా తగ్గింది. కిలో వెండిపై ఏకంగా 4000 రూపాయల వరకు దిగి వచ్చింది.

**ప్రస్తుతం ధరలు:**

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,820 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,24,500 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర తగ్గిన తర్వాత రూ.2,40,000 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో రూ.2,56,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,970 గా నమోదవగా, కిలో వెండి ధర రూ.2.40 లక్షల వద్ద స్థిరంగా ఉంది. దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో పన్నులు మరియు రవాణా ఖర్చుల ద ృష్ట్యా ఈ ధరల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నప్పటికీ, మొత్తంగా బులియన్ మార్కెట్ నేడు నష్టాల్లోనే ముగిసింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com